# Press Coverage's of Training cum Demonstration

on Biocontrol Strategies for Management of Invasive Whiteflies in Coconut held on 16th June, 2023 at Guntavaripalle village, Seelamvaripalle Panchayat, B. Kothakota Mandal, Annamayya district in collaboration with ICAR- Krishi Vigyan Kendra, Kalikiri, Andhra Pradesh.

---

## జీవ నియంత్రణ పద్ధతులతో తెల్లదోమ నివారణ

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా తెల్లదోమను నివారించవచ్చునని జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి (బెంగళూరు) సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సెల్వరాజన్ తెలిపారు. బి.కొత్తకోట మండలం శీలంవారిపల్లె పంచాయతీ గుంతవారిపల్లె వద్ద కొబ్బరి తోటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం శాస్త్రవేత్తలతో కలసి రైతులకు అవగాహన కల్పించారు. ఎన్కార్సియ గుడెలోపే లేదా ఐసోరియర్యలను వినియోగించి తెల్లదోమను సమర్థంగా ఎదుర్కోవచ్చని వివరించారు. అనంతరం పరాన్న జీవులైన ఎన్కార్సియా గుడెలోపేను కొబ్బరి ఆకులపై అతికించారు. ఐసోరియా ఫమసోరియా ఐదు గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేశారు. కొబ్బరి రైతులు తగిన జాగ్రత్తలతో పంటను కాపాడుకుని లాభాలను పొందాలని కోరారు. కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త పాండురంగ, బయ్యప్పగారిపల్లె ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శేష కిరణ్, ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసులు, సర్పంచు నాగిరెడ్డిలతో పాటు రైతులు ఇందులో పాల్గొన్నారు.



**కొబ్బరి చెట్లకు మందు పిచికారీపై అవగాహన కల్పిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్తలు**

---

**Date: 16.06.2023; Eenadu (Telugu)**

సాక్షి

డీసీఆర్‌బీ సీఐ, ఆర్‌ఐలు జావీద్, మహబూబ్‌వల్లి, పెద్దయ్య పాల్గొన్నారు.

# తెల్లదోమ నివారణపై అవగాహన

**బి.కొత్తకోట:** మండలంలోని గుంతవారిల్లెలో స్పలాకార తెల్లదోమ ఆశించిన కొబ్బరి తోటలను శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. సీనియర్ శాస్త్రవేత్త నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్ రిసోర్స్ సంస్థ బెంగళూరుకు చెందిన డాక్టర్ కే సెల్వరాజన్ తెల్లదోమను పరిశీలించి జీవ నియం త్రణ పద్ధతులైన ఎన్కారియా గుడలోపే, ఐసోరి యర్య ఫిమేజారియా ఉపయోగించడం ద్వారా సమర్ధవంతంగా తెల్ల దోమ నివారించ వచ్చన్నారు. ఐసోరియా ఫమసోరియా ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసి రైతు లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కలికిరి కేవీకే సమన్వయకర్త జిఎస్.పాండురంగా, సీనియర్ శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధన స్థానం డాక్టర్ శేష కిర ణ్, డాక్టర్ శ్రీనివాసులు, సర్పంచు భీమిగాని నాగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

Jun 17 ▾ | Annamaiah District ▾

**Date: 16.06.2023; Sakshi (Telugu)**

ఆంధ్రప్రభ

లయ సిబ్బంది వాలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొబ్బరి తోటలో సర్పిలాకార తెల్లదోమ నివారణపై అవగాహన

**కలికిరి జూన్ 16( ప్రభ న్యూస్):** కొబ్బరి తోటలో సర్పిలాకార తెల్లదోమ నివారణ పై శుక్రవారం బి కొత్తకోట మండలంలోని గుంతవారి పల్లి నందు శాస్త్రవేత్తలు సందర్శించారు డాక్టర్ కే సెల్వరాజన్ సీనియర్ శాస్త్రవేత్త నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్ రిసోర్స్ సంస్థ బెంగళూరు వారు జీవ నియంత్రణ పద్ధతులైనటువంటి ఎన్కార్సియా గుడలోపే మరియు ఐసోరియర్య ఫిమేజారియా ఉపయోగించడం ద్వారా సమర్ధవంతంగా తెల్ల దోమ నివారించవచ్చునని తెలిపారు అనంతరం పరాన జీవులైన ఎన్కార్య సియా గుడలోపిని కొబ్బరి ఆకులపై అతికించారు అలాగే ఐసోరియా ఫమసోరియా ఐదు గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేసి రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కే సెలవరాజన్ సీనియర్ శాస్త్రవేత్త, ఎన్‌బిఐఆర్, జి .స్ పాండురంగా సమన్వయకర్త కెవికె కలికిరి డాక్టర్ శేష కిరణ్ సీనియర్ శా...వేత్త ఉద్యాన పరిశోధన స్థానం మదనపల్లి డాక్టర్ శ్రీనివాసులు శాస్త్రవేత్త కేవీకే కలికిరి మరియు రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**Date: 16.06.2023; Andhra Prabha (Telugu)**

# కొబ్బరి తోటలో సర్పిలాకార తెల్లదోమ నివారణపై అవగాహన

**బి.కొత్తకోట, జూన్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలంలోని గుంతవారిపల్లి నందు సర్పిలాకార తెల్లదోమ ఆశించిన కొబ్బరి తోటలను శాస్త్రవేత్తలు సందర్శించారు డాక్టర్ కే సెల్వరాజన్ సీనియర్ శాస్త్రవేత్త. నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్ రిసోర్స్ సంస్థ బెంగళూరు వారు జీవ నియంత్రణ పద్ధతులైనటువంటి ఎన్కార్సియా గుడలోపే, ఐసోరియర్య ఫిమేజారియా ఉపయోగించడం ద్వారా సమర్థవంతంగా తెల్ల దోమ నివారించవచ్చునని తెలిపారు. అనంతరం పరాన జీవులైన ఎన్కార్య సియా గుడలోపిని కొబ్బరి ఆకులపై అతికించారు. అలాగే ఐసోరియా ఫమసోరియా ఐదు గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేసి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కలికిరి కృషి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త జి.స్ పాండురంగ, డాక్టర్ కే. సెల్వరాజన్, డాక్టర్ శేష కిరణ్, డాక్టర్ శ్రీనివాసులు, మరియు రైతులు పాల్గొన్నారు.

---

**Date: 16.06.2023; Neti Mana Desam (Telugu)**